01ATP22_01ATP22.qxd 22-04-2026 PM 10:54 Page 1





అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 23 ఏప్రిల్ 2026 | పేజీలు : 04

# యువతను మింగేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్

**- సిక్స్ ,వైడ్,నోబాల్ పై కూడా బెట్టింగులు - జీవితానే పణంగా పెట్టే ప్రమాదకర వ్యసనంగా మారిన క్రికెట్ - ఐపీఎల్ మొదలైంది అంటే బెట్టింగులకు పాల్పడుతున్న యువత**

**రొళ్ల, ఏప్రిల్ 22 (ప్రభాత వార్త):** ఒకప్పుడు క్రికెట్ అనేది కేవలం వినోదం.ఇప్పుడు అదే కొందరి జీవితాల్లో విషాదానికి దారితీస్తు ప్రమాదకర వ్యసనంగా మారుతోంది. ఐపీఎల్ సీజన్ ప్రారంభమైతే చాలు ఆనైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాలు చురుగ్గా మారుతున్నాయి.బంతికి సిక్స్, ఓవర్ వెరుగులు, ఆటగాళ్ల ప్రదర్శనలపై ముందుస్తు అంచనాలతో నడిచే ఈ దందా.. యువతను ఆకర్షిస్తూ చివరకు అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది. "ఒక్కసారి గెలిస్తే చాలు" అన్న ఆశతో ప్రారంభమయ్యే ఈ పందేలు.. అనేక కుటుంబాలను ఆర్థికంగా కుదేలుచేస్తున్నాయి. ఈ బిట్టింగ్ వ్యవస్థ సాంప్రదాయ జూదానికి భిన్నంగా,పూర్తిగా డిజిటల్ రూపంలో సాగుతోంది.ఒక్కో బంతిపై పందేలు కట్టడం నుంచి ఓవర్ కు ఎన్ని పరుగులు వస్తాయన్న అంచనాలు, ఫోర్, సిర్స్, వైడ్, నోబాల్లపై కూడా పందేలు కట్టడం వరకూ విస్తరించింది. ఇన్స్టాల్, వాట్సాప్ వంటి గోప్య గ్రూపుల ద్వారా సూచనలు అందిస్తూ,బుకీల ద్వారా నిమిషాల్లో డబ్బు మార్పిడి జరుగుతోంది. ఈ వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం,మోసాలకు అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల నష్టపోయేది బెట్టింగులో పాల్గొనే యువత అనేది స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా రొళ్ల మండలంలో ఈ వ్యవహారం గోప్యంగా జరుగుతుంది.వీటిలో పలువురు యువతకు అప్పులు ఇస్తూ ఇలాంటి వాటిని పెంచి పోషిస్తున్నారు. దీంతో యువత అప్పుల ఉబ్బిలో కూరుకుపోతున్నారు. పెద్ద ఐపిఎల్ స్థాయిలోనే గ్రామాల్లో సైతం యువత క్రికెట్ బెట్టింగ్ కట్టుకొని ఆడుతున్నారు.ఒక్క ఒక్క క్రికెట్ మ్యాచ్లో రూ.20 వేలు నుంచి రూ.50 వేలు వరకు బెట్టింగ్ కట్టుకొని క్రికెట్ ఆడుతున్నారు.వీటిలో పేద కుటుంబాలకు చెందిన యువత క్రికెట్ టీం లో పాల్గొనేందుకు రూ .1000 నుంచి 2000 వరకు నిర్వాహకులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరోవైపు గ్రామాల్లో ఐదు ఆరు తరగతుల విద్యార్థులు సైతం 100 వంద నుంచి 500 వరకు బెట్టింగులు కట్టుకొని క్రికెట్ ఆడుతున్నారు.క్రీడా అనేది మనసుకు ఉల్లాసాన్ని కలిగిస్తుదన్నది సహజం.కానీ అదే వ్యసనంగా మారితే మాత్రం పేకాటకు మించి నష్టం కలిగిస్తుందనీ పలువురు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.క్రికెట్ బెట్టింగ్కు బలవుతున్న యువత పేద కుటుంబ విద్యార్థులే.చిన్న మొత్తాలతో ప్రారంభించిన పందేలు కొద్ది రోజుల్లోనే లక్షల్లో అప్పులుగా మారుతున్నాయి.ఖిఇంకోసారి గెలిస్తే అప్పు తీర్చేస్తాఖిఅన్న భావనతో మరింత లోతుకు వెళ్లి చివరకు ఆర్థికంగా కుదేలవుతున్నారు. కుటుంబ పొదుపులు ఖాళీ కావడం, అప్పుదారుల ఒత్తిడి పెరగడం,సామాజికంగా అవమానం ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బెట్టింగ్ దందాతో తీవ్ర నిర్ణయాలు : పోలీసు వర్గాలసమాచారం ప్రకారం,బెట్టింగ్ వల్ల యువత అప్పుల్లో కూరుకుపోయి మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారనీ పోలీస్ వర్గాలు సూచిస్తున్న విషయాలు విధితమే.కుటుంబ సభ్యుల ఒత్తిడి, అప్పుల భారాన్ని తట్టుకోలేక కొందరు తీవ్ర నిర్ణయాలకు కూడా వెళ్తున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది.అదే సమయంలో అప్పులు తీర్చేందుకు కొందరు యువకులు గొలుసు దొంగతనాలు, చిన్నపాటి దోపిడీలకు పాల్పడిన ఘటనలు నమోదవుతున్నాయి. విచారణలో ఈ నేరాలకు బెట్టింగ్ అప్పులే అనేది మూల కారణమని చెప్పవచ్చు. ఆన్లైన్ బెట్టింగ్ పోలీసు నిఘా : ఈ పరిస్థితుల దృష్ట్యా పోలీస్ శాఖ ఆన్లైన్ బెట్టింగ్ నియంత్రణపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్పెషల్ బ్రాంచ్ ద్వారా నిఘా పెంచి, సైబర్ సర్వైలెన్స్ సహాయంతో బెట్టింగ్ కు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతో ఉంది. బెట్టింగ్ నిర్వహించే వారితో పాటు నిర్వాహక్కుల పైనా చట్టపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం కూడా ఉంది.నిపుణుల అభిప్రాయం ప్రకారం, త్వరగా డబ్బు సంపాదించాలన్న ఆశే ఈ దందాకు ప్రధాన కారణం. కానీ అదే ఆశ చివరకు ఆర్థిక నష్టాలతో పాటు మానసిక కుంగుబాటుకు దారి తీస్తోంది. క్రికెట్ను వినోదంగా ఆస్వాదించాల్సిన ప్రజలు, దాన్ని డబ్బు సంపాదించే సాధనంగా మార్చుకోవడం వల్లే ఈ సమస్య తీవ్రమవుతోంది. క్రికెట్ ఆటలో ఉత్కంఠ సహజం... కానీ అదే బెట్టింగ్ గా మారితే అది ప్రమాదకరం. ఒక్క క్రికెట్ తోనే సంపాదన సాధ్యం కాదు..కానీ ఒక్క నిర్ణయంతో నష్టం మాత్రం ఖాయం. బంతి బంతికీ ఉత్కంఠ కాదు... జీవితాన్నే పణంగా పెట్టే ప్రమాదకర ఆటగా మారుతోందని పలువురు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. పోలీస్ శాఖ ఇలాంటి వాటిపై మరింత చురుకుగా దృష్టి సారించి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అనంతలో హనీ ట్రాప్ కలకలం...!

- తేలిన 19 మంది బాధితులు
- రూ.5 నుండి రూ.25 లక్షలు దోపిడీ
- పొలిటికల్ లీడర్లు, డాక్టర్లు, ఆఫీసర్లు
- వ్యవహారంపై జిల్లా ఎస్పీ సీరియస్
- కొనసాగుతున్న సీక్రెట్ దర్యాప్తు
- ముఠాతో పోలీసుల ములాఖత్
- ఇద్దరు సీఐలపై వేటుకు రంగం సిద్ధం

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త** వయ్యారపు వలపులతో నెరవేసిన ముఠా అందిన కాడికి దోచేస్తోంది. అమాయకును టార్గెట్ చేస్తూ లక్షలాది రూపాయలను నిలుదోపిడి చేస్తున్న ఘటన వెలుగుజూసింది. మొత్తంగా బాధితులు 19 మందిని ఈ ట్రాప్ లో లాగి లక్షలాది రూపాయలను ఆ ముఠా పోగు చేసినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే ఈ తతంగం అంతా పోలీసుల కనుసన్నల్లోనే నడుస్తున్నట్లు విశ్వసియనీయమైన సమాచారం. ముందు తీయగా మాట్లాడి ముగ్గలు దించిన తర్వాత బ్లాక్మెయిల్ తరహాలో డబ్బులు డిమాండ్ చేసి ఈ ముఠా అమాయకుల జీవితాలతో ఆడుకుంతోంది. వివరాల మేరకు... అనంతపురం, రూరల్ పరిధిలోని రాప్తాడులో హనీ ట్రాప్ తో పలువురు భయాందోళనకు గురవుతున్నారు. ఈ వలపు వలలో పడిన అమాయకులు వారి బారి నుండి కాపాడాలని కోరుతున్నారు. ఈ రొచ్చులో ప్రభుత్వ అధికారులు, బడా బాబులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులను మహిళలతో ట్రాప్ చేస్తున్న ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసారు. ముందుగా పరిచయం చేసుకొని ఇంటికి రమ్మంటారు.. ఆ తర్వాత బట్టలు విప్పించి ఫోటోలు, వీడియోలు తీస్తారు. ఆలోగా ఆమె బంధువులమంటూ ముఠా మొత్తం రంగంలోకి దిగుతారు.

పరువు కాస్తా బజారుకు ఈడుస్తామని భయపెట్టడం, అందిన కాటికి దోచేయడం చేస్తారు.. ఇలా ఓ రిటైర్డ్ అధికారిని కూడా వలలో వేసుకొని చివరకు కాళ్ళ బేరానికి వచ్చి ఆయన రూ. 3 లక్షలు సమర్పించుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు 19 మంది బాధితుల నుండి డబ్బులు వసూలు చేసిన 8 మంది సభ్యులతో కూడిన ముఠాపై జిల్లా ఎస్పీ జగదీష్ సీరియస్ గా పరిగణించారు. ముఠాలో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

ఎస్పీ స్వయంగా దర్యాప్తు పర్యవేక్షణ కొనసాగించడంపై ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. అనంతపురంలో నయా ఖిహనీ ట్రాప్ దెబ్బకు కొందరు భయపడి ఊరు వదిలి వెళ్ళినట్లు తెలుస్తోంది. బాధితుల్లో వీఆర్ ఓ, ఫిజియోథెరపిస్టు, ఆర్ఎంపీలు, కిరాణా వ్యాపారులు, రియల్టర్లు. వున్నారు. వీరి వలలో పడి చిక్కుకుని బయట పడలేక ఓ బాధితుడు ఆత్మహ? చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.ఖిహనీఖి ముఠాకు పోలీసులు సహకరిస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. దీంతో అనంతపురం పరిధిలోని ఇద్దరి సిఐలపై బదిలీ వేటు వేసినట్టు సమాచారం. పూర్తిస్థాయి వివరాలు తెలియాల్సి ఉంది.

## కష్టం సొమ్ము ఖాతాలో

# జమ ఎప్పుడు...!

**4300 కూలీలకు రూ. 85 లక్షలు బకాయిలు చెల్లించాలి...**



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామీణ ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూట గడవడం కూడా కష్టంగా ఉందని కూలీలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సకాలంలో బిల్లు చెల్లించే ఆదుకోవాలని కోరుతున్నారు. ధర్మవరం మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో గ్రామీణ ఉపాధి హామీ పనులు చేశారు. ప్రతి వారం బిల్లు చెల్లించాల్సి ఉంది. కానీ 10 వారాల నుంచి 4300 మంది కూలీలకు రూ.85 లక్షలు కూలీ బకాయిలు చెల్లించాల్సి ఉంది. చేతల కష్టం చెయ్యి కందక ఇల్లు గడవడం కష్టంగా ఉందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తులు చేస్తున్నారు. ప్రతి వారం సకాలంలో బిల్లులు చెల్లించాల ని వారు డిమాండ్ చేస్తున్నారు.

### సకాలంలో చెల్లించాలి

శ్రీదేవి సుబ్బారావు పేట



పట్టణాలకు వలస వెళ్లకుండా స్థానికంగా కల్పించిన ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ పనులకు వెళ్లాను. ప్రతివారం బిల్లులు చెల్లించలేదు. దీంతో పిల్లల ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నాను. ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని కోరుతున్నాను.

### పనులు చేసాం బిల్లులు రాలేదు

భారతమ్మ సుబ్బారావు పేట..



10 వారాలపాటు గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసాము. కానీ బిల్లులు చెల్లించలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి. బకాయి బిల్లులతో పాటు ప్రస్తుతం చేస్తున్న పనులకు వారం వారం బిల్లులు చెల్లించాలి.

### బిల్లులు చెల్లించాల్సింది వాస్తవమే

సుధాకర్ ఏపీవో ధర్మవరం



గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రూ. 85 లక్షలు బిల్లులు చెల్లించాలి. నివేదికల సిద్ధం చేసి ఆన్లైన్లో పొందుపరిచాము. మంజూరు కాగానే కూలీలు ఖాతాలో జమవుతుంది.

# ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలి

**- ఎమ్మెల్యే కాలవ**



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం ఏప్రిల్ 22 ప్రభాతవార్త** ప్రజల జీవన ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, అందుకోసం ప్రతి అధికారి ఒక విజనరీలా (దూరదృష్టితో) పనిచేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన "స్వర్ణ రాయదుర్గం విజన్ 2047" యాక్షన్ ప్లాన్ గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం కేవలం వర్తమానం గురించి కాకుండా, రాబోయే పాతికేళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా ఉండాలో ఆలోచించాలని సూచించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా ఏయే రంగాల్లో ఎలాంటి పురోగతి సాధించాలో స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే లక్ష్యాలను చేరుకోగలమన్నారు. భవిష్యత్తు అవసరాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించుకుని, వాటి సాధనకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా గుర్తింపు పొందాలంటే ఇలాంటి పక్కా ప్రణాళికలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరే ఇతర రాష్ట్రంలోనూ లేవని, పేదరికం లేని సమాజం ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని వివరించారు. అయితే, కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా అభివృద్ధిలోనూ సమతుల్యత పాటించినప్పుడే సమగ్ర లక్ష్యాలను సాధించగలమన్నారు. వివిధ పథకాల ద్వారా అందుతున్న నిధులను, మన ప్రయత్నం ద్వారా నియోజకవర్గానికి తీసుకొచ్చే అదనపు నిధులను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకునేలా ప్రతి శాఖ సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో ప్రస్తుతం రాయదుర్గం నియోజకవర్గం 32వ స్థానంలో ఉందని, దీనిని కనీసం 10వ స్థానంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి శాఖాధికారి తమ పరిధిలో ఏం చేయాలి? ఎక్కడ వెనుకబాటు ఉంది? దానిని ఎలా అధిగమించాలి? అనే విషయాలపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం వల్ల లక్ష్య సాధన కష్టతరమవుతోందని, దానిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజల సమస్యలు తీరుస్తారనే నమ్మకంతో తమను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నారని, అదే విధంగా బాధ్యతాయుతంగా పనిచేస్తారనే నమ్మకంతో ప్రభుత్వం అధికారులను నియమించిందని గుర్తు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారంతోనే ఖిఅభివృద్ధి చెందిన రాయదుర్గంఖి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఉజ్వల భవిష్యత్తు కోసం పునరంకితం కావాలని కాలవ శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు, ఎంపీడీఓలు,ఖిజూళీ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'పట్టు'కు..'పన్ను'కు మధ్య..ప్రచ్ఛన్న యుద్ధం..!

**- దండించాల్సిన వారే దండుకుంటున్నారు..!**




వాణిజ్య పన్నుల అధికారి కార్యాలయం, తాడిపత్రి , 'పట్టు' తప్పుతున్న వ్యాపారం

**తాడిపత్రి, ఏప్రెల్ 22, ప్రభాతవార్త:** 'ఇటు రాష్ట్ర జీఎస్టీ, అటు కేంద్ర జీఎస్టీ అధికారుల తనిఖీలతో విసుగు చెందిన బెంగళూరు యువ పారిశ్రామిక వేత్త ఒకరు గతేడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు చాలా మంది యువతలో ఆలోచనలు రేకెత్తించింది. 'ఈ పన్నుల విధానంతో విసిగిపోయాను, అధికారుల వేదింపులు భరిస్తూ ఈ దేశంలో ఉండలేను, ఇతర దేశాలకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలనిపిస్తోంది'-మన దేశంలో పన్నుల విధానంపై ఆ యువ పారిశ్రామిక వేత్త భావోద్వేగంతో పెట్టిన పోస్టు సారాంశమిది. ఎక్కడో కాదు ఇవే వేదింపులు ఇక్కడ కూడా లేకపోలేదు. జీఎస్టీ చెల్లించినా ఏదో ఒక చిన్న లోపాన్ని బూతద్దంలో చూపి భారీ జరిమానాలు విదిస్తున్నారని, సరే తప్పుదు కదా మూకుమ్మడిగా మామూళ్లయినా ఇచ్చి వ్యాపారం చేసుకుంటామంటే.. లేదు లేదంటూ నిజాయితీ నటిస్తూ ఒక్కొక్కరినే దొరకపుచ్చుకొని కేసుల పేరుతో సగం, మామూలు పేరుతో సగం జీఎస్టీ అధికారులు దండుకుంటున్నారని తాడిపత్రి, యాడికి ప్రాంత పట్టుచీరల వ్యాపాస్తులు లబోదిబోమంటున్నారు. ఆరు నెలలకు ఒకసారి చొప్పున దాదాపు 45 మంది పట్టు చీరల వ్యాపారస్తులు ఒక్కొక్కరు రూ. 8 వేలు వసూలు చేసి జీఎస్టీ అధికారులకు కార్యాలయం తరపున దళారిగా వ్యవహరించే ఓ ఉద్యోగికి ముట్టచెప్పేవారు. అయినప్పటికీ సంతృప్తి చెందని అధికారులు తనిఖీల పేరుతో రోడ్డు మీదకు వచ్చి వ్యాపారస్తులను జరిమానాల పేరుతో వణికిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**ఃవ్యాపారుల దుస్థితికి అద్దం పట్టే కొన్ని సంఘటనలు ఇవే..!**

ఃఇటీవల పక్కజిల్లాకు చెందిన ఓ వ్యాపారి యాడికికి పట్టుచీరల కోసం వచ్చి ఓ దాబాలో భోజనం చేస్తూ చీరల గురించి స్థానిక వ్యాపారితో ఫోన్లో మాట్లాడసాగాడు. అదే దాబాలో భోజనం చేస్తున్న ఓ వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఇదంతా గమనిస్తూ..ఆ వ్యాపారి కారును అనుసరించాడు. కొద్ది దూరం పోయిన తర్వాత ఆ అధికారి ఆ వ్యాపారి వాహనాన్ని ఆపి బిల్లులు పరిశీలించాడు. చీరలు తీసుకొని పోయే వాహనం నంబరు, బిల్లులో ఉండే వాహనం నంబరులో తేడా మినహా ఎలాంటి లోపం లేదు. దీన్ని సాకుగా చూపి సదరు వ్యాపారితో ఆ అధికారి రూ. 50 వేలు సొమ్ము చేసుకొని ఎలాంటి ధృవీకరణ ఇవ్వకుండా పంపించేశాడని అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఃగత రెండు సోమవారాల కిందట యాడికి నుంచి ధర్మవరానికి పట్టు చీరలతో వెళుతున్న ఓ వాహనం తొండపాడు దాటి వెళ్లింది.ఆ ప్రాంతం తమ పరిధిలోకి రాదని చెప్పి, ఆ వాహనాన్ని క్రిష్టిపాడు వద్దకు తీసుకొని వచ్చిన ఓ అధికారి బేరాలు ఆడి రూ. 25 వేలు అధికారికంగా, మరో రూ. 25 వేలు అనధికారికంగా జరిమానా విధించి వెళ్లాడు.

ఃగతంలో తమ వసూళ్లపై పత్రికల్లో కథనం రావడంతో ఆ వసూళ్లకు పాల్పడిన అటెండర్ను డిప్యుటేషన్పై బదిలీ చేయడం, తమపై కథనాలు రాయిస్తారా అంటూ మామూళ్లకు స్వస్తి చెప్పి వేదింపుల దాడులు మొదలెట్టడం ఆ అధికారులకే చెల్లింది.

ఃఇటీవల దాదాపు 45 మంది వ్యాపారస్తులు రూ. 8 వేలు చొప్పున సుమారు రూ.3.60 లక్షలు వసూలు చేసి స్థానికంగా జీఎస్టీ కార్యకలాపాలు సాగించే ఓ ఏజెంట్ ద్వారా ఆ అధికారికి అందించే ప్రయత్నం చేశారు. అయితే ఈ మామూళ్ల కంటే దాడుల్లో ఒక్కొక్కరి ద్వారా వచ్చే రాబడే అధికంగా మిగతా 4 లో...

# మనం పొదుపు చేసే నీరే మనల్ని కాపాడుతుంది

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ప్రతినిధి** ప్రతి నీటి చుక్కను సంరక్షించడం ద్వారా మనం నీటిని పొదుపు చేస్తే ఆ నీరే మనల్ని కాపాడుతుందని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి లోని సాయి అరామం నందు జిల్లా ఎన్జీవోల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "జలధార జలహారతి" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ చెరువులు, ఇంకుడు ట్యాంకులు నిర్మించుకుని భూగర్భ జలాలను పెంపొందించుకోవాలన్నారు. నీటి




రైతులను సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్ దృశ్యం

భద్రతలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిన గొల్లపల్లి తండ, గాండ్లపెంట గ్రామాలను, పర్యావరణ వృన రుజ్జీవనం చేపట్టిన టింబక్టు కలెక్టివ్ కల్పవల్లి మిగతా 4 లో...

రోకలి దంచుతున్న జిల్లా కలెక్టర్ →



# రైతు ఆదాయం పెంచే దిశగా కృషి చేయాలి

**- వివిధ ప్రాథమిక రంగాల అధికారుల సమీక్షా సమావేశం లో వెల్లడి**
**- జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త** రైతు ఆదాయం పెంచే దిశగా ప్రాథమిక రంగాల శాఖలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్రాథమిక రంగాల శాఖ అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించిపలుసూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలబలోపేతంచేయడానికివ్యవసాయమరియుఅనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గతంలో జరిగిన ప్రైమరీ సెక్టర్ సమావేశంలో చర్చించినఅంశాలునిర్ణయాలపై సమీక్షించడం తోపాటు ప్రస్తుతప్రగతిగురించిసంబంధిత శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోవ్యవసాయ అనుబంధరంగాలుసమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా పశుసంపద అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి రైతుల ఆదాయం పెంచేలా చూడాలన్నారు .ఎరువుల విక్రయాలు ధరలపై అధికారులుతరచూ పర్యవేక్షించాలని అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సి సి ఆర్ సి కార్డ్స్ పొందిన కౌలు రైతులకు 2026 27 సంవత్సరంనకు సంబంధించిపంటఋణాలను ఇచ్చే విధంగా అన్ని బ్యాంక్ శాఖలు చర్యలుతీసుకోవాలని ఎల్ డి యం ను ఆదేశించడం సూచించారు.సెరికల్చర్ యందు సాగు చేస్తున్నటువంటి పంటల విస్తీర్ణంలో 6000 ఎకరాలలో ఏపీ సీఎఫ్ పద్ధతుల ద్వారా సాగు చేసే విధంగా రైతులలో అవగాహన కల్పించి మంచి దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ అధికారికి ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవి కుమార్, ఉద్యానవన అధికారి పద్మలత , పి.డి.ఆత్మ, నారాయణ నాయక్, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి, సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రేణుక , డిఆర్ డి ఏ అడిషనల్ పి.డి. రాధా రాణి, డ్వామా పి. డి. సలీం భాష కోఆపరేటివ్ అధికారి అరుణ కుమారి, నాబార్డ్ మేనేజర్ అనురా ధఎఫ్ . పి.ఓ. సభ్యులు, వివిధ అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మఠం నిర్మాణానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు సహకారం మరువలేనిది

**వీరశైవ సంఘం తాలూకా అధ్యక్షులు కరణం మల్లికార్జున బాబు**

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో శ్రీ విరక్తి గవి మఠం అభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందిస్తున్న సొంత నిధుల సహకారం చిరస్మరణీ యమని తాలూకా వీరశైవ సంఘం అధ్యక్షుడు కరణం మల్లికార్జున బాబు అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మఠ పీఠాధిపతి శ్రీ కళ్యాణ స్వామీజీకి అతిథి గృహం నిర్మాణంతో పాటు మఠ భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు సారథ్యంలో ఎస్ఆర్సీ కంపెనీ ప్రతినిధులు ముత్తనేని రాజగోపాల్, వెంకటేశులు సంయుక్తంగా నిర్మాణ బాధ్యతలు స్వీకరించడం పట్ల వీరశైవ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. విశ్వగురు శ్రీ బసవేశ్వర జయంతోత్సవాలను మఠ పీఠాధిపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి సహకరించిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ జయంతోత్సవాల్లో రాష్ట్ర వీరశైవ లింగాహిత బలిజ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, ఆల్ ఇండియా అధ్యక్షులు సదానంద పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకర మన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలతో బిజీగా ఉన్నప్పటికీ ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎస్ఆర్సీ ప్రతినిధులతో కలిసి తమ కార్యక్రమానికి హాజరవడం ప్రశంసనీయమని కొనియాడారు. వీరశైవ సంఘం రుద్రభూమికి 1.50 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి నందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బసవేశ్వర జయంతోత్స వాలను విజయవంతం చేయడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు బసవరాజు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీరు సక్రమంగా అందేలా చూడండి - ఎంపీపీ

**శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకంపై మండిపడ్డా సభ్యులు**

**సభ మర్యాదలను పాటించని అధికారులు**

**సభ మధ్యలోని వెళ్లిపోతున్న అధికారులపై చర్యలు ఎక్కడ**

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 22 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య



కార్యక్రమం మధ్యలోనే ఖాళీ కుర్చీల దృశ్యం

సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండల స్థాయి పంచాయతీ స్థాయి అధికారులు హాజరై మండల సమస్యలపై చర్చించుకున్నారు మండల అభివృద్ధికి చేయాల్సిన విధి విధానాలపై చేయవలసిన పనులు చర్చించారు అనంతరం విద్యార్థులకు పాఠశాలకు వేసవి సెలవులు ఇస్తుండడం వల్ల రేపటి నుంచి అన్ని పాఠశాలల్లో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాఠశాలల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అనంతరం డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆడబ్బులు సుబ్బరాయుడు మాట్లాడుతూ గ్రామాల లో తాగినటి సమస్యకు పరిష్కారాలు ఎప్పటికప్పుడు చేస్తున్నామని సభకు వివరించారు మండలవ్యాప్తంగా ఒకసంవత్సరం నుండి శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా ప్రజలకు అందించాల్సిన తాగునీరు సరిగా అందడం లేదని సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం జె ఈ దీపిక మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి తాగునీరుపంపించేసే మోటర్లు చెడిపోవడంతో తాగునీటి సమస్య నెలకొందని సభకు వివరించారు జె ఈ వివరణ పై మండిపడ్డ సభ్యులు ఇప్పుడు మోటర్లు చెడిపోయాయి అని చెప్తున్నారు గత సంవత్సరంనుండి తగునీటి పథకం నిర్వీర్యమైందని ఎక్కడికక్కడ మీరు వృధాగా పోతున్న శ్రీరామిరెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. సభలో ప్రజలసమస్యలపై చర్చించాల్సిన అధికారులు ఎవరికి వారు తమ శాఖకు సంబంధించిన వివరణ ఇచ్చిన తర్వాత సభ నుండి వెళ్లిపోయి సభ మర్యాదను పాటించకుండా సభ గౌరవాన్ని పాటించని వారిపై చర్యలు తీసుకుంటారా మండలస్థాయి ముఖ్య అధికారులే సభలో ఉండకుండా వెళ్లిపోవడం విడ్డూరంగాఉంది. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండల వ్యాప్తంగా లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించే మార్గాలను వెతికి పరిష్కరించాలని రైతులకు సకాలంలో అందాల్సిన త్రీఫేస్ సప్లై అధిక లోడ్ వల్ల రైతులకు ఇవ్వాల్సిన త్రీఫేస్ కరెంట్ సరిగా అందడం లేదని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఏఈ భరత్ ను వివరణ కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా "కిడ్స్ కాన్వికేషన్ ట్రెడిషన్ "

**విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత విజయాలు సాధిస్తారు**

**ఎంఈఓ I గోవిందరాజులు, ఎంఈఓ 2 హరికృష్ణ**



బెలుగుప్ప ఏప్రిల్ 22 ప్రభాతవార్త

విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని మండల విద్యాశాఖ అధికారులు గోవిందరాజులు, హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన "కిడ్స్ కాన్వకేషన్ ట్రెడిషన్ "కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం అంకితభావం తో పనిచేస్తున్నారని, మంచి విద్యను అందించడంతోపాటు అనేక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతో పరీక్షలలోనే కాకుండా ఏ విషయంలోనైనా కచ్చితంగా మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు. పాఠశాల యాజమాన్యం గత 10 సంవత్సరాలుగా సమ్మేటివ్ అసెస్మెంట్ 2లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గుర్తించి వారికి మెరిట్ సర్టిఫికెట్, గోల్డ్, సిల్వర్, బ్రాస్ మెడల్స్ తో ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, నీతి కథలను చదువుట, చెస్, క్యారం వంటి క్రీడలను నేర్చుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ మారెన్న విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎల్ కేజీ నుండి 7వ తరగతి వరకు యస్ ఏ 2 లో మొదటి ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ముఖ్య అతిథులు మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ వేసి యూనివర్సిటీ లెవెల్లో, గ్రాడ్యుయేషన్ డ్రెస్ కోడ్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ, కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, చిన్న తిప్పయ్య, అర్చకులు రాంబాబు స్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, మమత,నాగవేణి, ఎర్రి స్వామి, నవీన, శైలజ, మాల శ్రీ, శిరీష, అంజలి, దివ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవిలో పశు సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**కంబదూరు పశుసంవర్ధక శాఖ ఏడీ వెంకట రమన్**

కంబదూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

వేసవికాలంలో పశుసంరక్షణకు తగినజాగ్రత్తలు తీసుకోవాలని కంబదూరు పశుసంవర్ధక శాఖ ఏడి వెంకట రమన్ పాడి రైతులకు సూచించారు.ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుదల కారణంగా పశువులు ,మేకలు, గొర్రెలు పలురకాల అనారోగ్య సమస్యలతో బాధపడే అవకాశం ఉందన్నారు. కావున మండలంలోని పశువుల కాపర్లు వీలైనంత వరకు ఉదయం , సాయంత్ర సమయాల్లో మేత కోసం బయటకు తీసుకువెళ్ళాలని చెప్పారు.పశువులకు పచ్చి మేతను అందిస్తూ , చెట్ల నీడలో ఉంచాలని తెలియజేశారు. పశు వైద్య సూచనలను పాటిస్తూ,సరిపడ చల్లని నీటిని పశువులకు అందించాలన్నారు.

# మహానేతలకు గౌరవంగా విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**గాంధీ సర్కిల్‌ను అభివృద్ధి చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి**

**ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు**

**సమర్పించిన వైసీపీ నేత గుప్తా**





మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల ఏర్పాటు కోసం ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు అందజేస్తున్న వైసీపీ నాయకుడు ఎన్. పి.ఆర్ గుప్తా

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీ సర్కిల్‌ను ఆధునీకరించి సుందరంగా తీర్చిదిద్దే చర్యలు ప్రశంసనీయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.పి.ఆర్ గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను గౌరవప్రదంగా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్నట్లుగా రోడ్డు మూలలో కాకుండా, గాంధీ సర్కిల్ మధ్యభాగంలో ఆకర్షణీయంగా, ప్రతిష్టాత్మకంగా ఈ విగ్రహాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహానేతలకు తగిన గౌరవం దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్‌లకు వినతిపత్రాలు సమర్పించారు. మహాత్మా గాంధీ దేశవ్యాప్తంగా పూజ్యనీయ స్థానం పొందిన మహానేత అని, అలాగే ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు సేవలను స్మరించుకునేలా వారి విగ్రహాలను సముచిత ప్రదేశంలో ఏర్పాటు చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని గుప్తా తెలిపారు.

# మళ్లీ వాయిదాపడ్డ బియ్యం, బేడల విక్రయ బహిరంగ వేలం

**- రూ.1.61 లక్షలకు ఖరారైన తలనీలాల కొనగోలు వేలం**



వేలం నిర్వహిస్తున్న ఆలయ కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



హాజరైన పాటదారులు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో బుధవారం జరిగిన బియ్యం బేడల విక్రయ హక్కు వేలం మరొకమారు వాయిదా పడింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్స్పెక్టర్ కె.రాణి పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించగా నలుగురు మాత్రమే వేలంలో పాల్గొనడానికి డిపాజిట్ కట్టారు. అయితే వేలంలో సరైన పాట రాకపోవడంతో వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు ఈవో ప్రకటించారు. కాగా 13-08-2025 నుండి 04-02-2026 వరకు ప్రోగు చేసిన తలనీలాలు కొనగోలు హక్కుకు షీల్డ్ టెండర్‌తోపాటు బహిరంగ వేలం నిర్వహించగా ఐదుగురు డిపాజిట్లు కట్టారు. పామిడికు చెందిన యం.ఓబులేష్ 1,61,000 రూపాయలకు పాట దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ముష్టూరు రామకృష్ణ, ధనుంజయ ఆచారి, బొల్లినేని ఓబులేష్, టీడీపీ నాయకలు మోపిడి గోవిందు, ఇంద్రావతి సుధాకర్ పాల్గొన్నారు.

# జీవిత విలువలు పాటిస్తేనే భవిష్యత్తు

**- గురుకుల పాఠశాలలో..బాల్యవివాహలపై అవగాహన కార్యక్రమం**

**- బేస్ బాల్ విద్యార్థులకు జిఎం సురేష్ రూ.10 వేల సాయం**

గోరంట్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ చంద్రకళ అధ్యక్షతన బుధవారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కమలాబాయి మాట్లాడుతూ విద్య భవిష్యత్తు, జీవితానికి పునాది అని పేర్కొన్నారు. శివశక్తి జిల్లా కోఆర్డినేటర్ శివలత మాట్లాడుతూ పలు సలహాలు సూచనలు ఇచ్చారు. చట్టాలను గురించి స్థానిక సి.నిర్మల తెలియజేసారు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి జీవిత విలువలు, అమ్మాయిలు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ భక్తవత్సలం, రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్ జగదీశ్వర్, డిప్యూటీ ఎంపిడిఓ రామకృష్ణ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్‌రావు పాల్గొన్నారు. జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలు కర్నూల్ జిల్లా గోనగుండ్లలో జరిగే సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో పాల్గొనేందకు వెళుతున్న 12 మందికి 10 వేల రూపాయల ఆర్థికసాయాన్ని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్ స్కూల్ పీఈటి తేజస్విని, ప్రిన్సిపాల్ చంద్రకళకు ఎంపీడీఓ, ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు.

# మహిళా బిల్లును అడ్డుకొని చరిత్ర హీనులయ్యారు

**బిజెవైఎం విమర్శలు**



మాట్లాడుతున్న బీజేవైఎం నాయకులు

హిందూపురం ఏప్రిల్ 22 ప్రభాతవార్త

చారిత్రాత్మక మహిళా బిల్లును పార్లమెంటులో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టగా కాంగ్రెస్ దాని అనుబంధ పార్టీలు అడ్డుకొని చరిత్ర హీనులుగా మిగిలిపోయారని భారతీయ జనతా పార్టీ యువమోర్చా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి రవితేజ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప తదితరులు మాట్లాడారు. భారతదేశ ప్రథమ పౌరురాలిగా గిరిజన మహిళను రాష్ట్రపతి పదవిలో కూర్చోబెట్టిన గొప్ప పార్టీ బిజెపి అని గుర్తు చేశారు. అంతేకాకుండా వరుసగా మూడుసార్లు దేశ ఆర్థిక మంత్రిగా కూడా నిర్మలా సీతారామన్ ఉన్నారని అన్నారు. పురుషులకు సమానంగా మహిళలు కూడా రాణించాలన్న సదుద్దేశంతో పెట్టిన బిల్లును కాంగ్రెస్ సారథ్యంలోని ఇండి కూటమి ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు అడ్డుకొని నీచ బుద్ధిని బయటపెట్టుకున్నాయని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో వారికి ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. సమావేశంలో మహిళా మోర్చా నాయకురాలు భాగ్యలక్ష్మి గౌడ్, ప్రధాన కార్యదర్శి హరీష్, లేపాక్షి బీజేపీ అధ్యక్షులు నరసింహమూర్తి, నరేష్, రమణ, ఎంపిటిసి చంద్ర మొదలగు వారు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని తద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ప్రధానోపాధ్యాయుడు దేశాయి నాగరాజ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తదుపరి అడవుల పెంపకం పట్ల అవగాహన కోసం ప్రదర్శనాత్మకంగా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, సేంద్రియ వ్యవసాయం వల్ల జరిగే లాభాలు, తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శామ్యూల్, ప్రతాప్, అశ్వత్థరెడ్డి, జయరాజు, రమాదేవి, రమణయ్య, రాజకుమారి, ఇందిరా, కృష్ణమూర్తి, చాంద్‌బాషా, మాదన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**- టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బి.ఎస్.కృష్ణారెడ్డి**

గుంతకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త




కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ బి.ఎస్.కృష్ణారెడ్డి

విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బి.ఎస్.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్కేపీ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతీ, యువకులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కార్పొరేషన్‌ద్వారా స్కిల్‌డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తుండడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన జాబ్ మేళాకు దాదాపు 10కంపెనీల హెచ్‌ఆర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా కృష్ణారెడ్డిని కళాశాల యాజమాన్యం శాలువాతో సత్కరించారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు పొందారు.

# గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారంతోనే .. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడును.

**పిల్లలను ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి సిడిపిఓ జయంతి**

కొత్తచెరువు ఏప్రిల్ 21 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ జయంతి

గర్భిణీ స్త్రీలు పుట్టబోయే పిల్లలు శారీరక మానసిక ఆరోగ్యం కోసం మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన తెలివైన పిల్లలు జన్మిస్తారని తద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని సిడిపిఓ జయంతి పేర్కొన్నారు ఎనిమిదవ పోషణ పక్వాడ - 2026 కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమం, గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడీ కేంద్రానికి తల్లిదండ్రు లఆటబొమ్మల విరాళాలు కలెక్షన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పుట్టపర్తి సీడీపీఓని. జయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓని. జయంతి మాట్లాడుతూ, పుట్టబోయే పిల్లల శారీరక ,మానసిక అభివృద్ధికి గర్భిణీస్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు,బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు అన్నారు. పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన, తెలివైన పిల్లలు జన్మిస్తారని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. గర్భిణీలు సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవాలని, మంచి సంగీతం వినడం, పుస్తకాలు చదవడం, యోగా, ధ్యానం వంటి వాటికి సమయం కేటాయించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచించారు. అలాగే చిన్నారులు పెద్దలతో సమయం గడపడం ద్వారా కుటుంబ విలువలు, సంప్రదాయాలు అలవర్చుకుంటారని తెలిపారు. కథలు వినడం, అనుభవాలను పంచుకోవడం ద్వారా పిల్లల మానసిక అభివృద్ధి మెరుగుపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపాలని, వారికి ఇంటి వాతావరణంలో ప్రేమతో కూడిన మార్గదర్శనం ఇవ్వాలని సూచించారు. సాంప్రదాయ ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఫాస్ట్ ఫుడ్ మరియు జంక్ ఫుడ్ వినియోగంవల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. పిల్లలకు వీలైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని అందించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమశేఖర్ నాయుడు కొత్తచెరువు ఐసిడిఎస్ సూపర్వైజర్ లీ. సుజాతమ్మ, ప్రథయం ఏజెన్సీ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి, ఐ సి టి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ మురళి సాయికుమార్ అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీడు భూములను పంటలతో నింపండి

**- ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ**

**- ప్రకృతి వ్యవసాయం క్షేత్ర సిబ్బందితో సమీక్ష**



ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సిబ్బందితో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పంట వైవిధ్యాన్ని మెరుగుపర్చడానికిగాను బీడు భూములను పంటలతో నింపాలని ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ సూచించారు. పట్టణంలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన ప్రకృతి వ్యవసాయం క్షేత్ర సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణంలో మార్పులు రానున్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రీ మాన్‌సూన్ డ్రైసోయింగ్, హాఫ్‌మూన్‌మోడల్ నమూనా, వ్యవసాయ పంటల నుండి ఉద్యాన పంటలవైపు మార్చాలన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలోదాదాపు 200 హెక్టర్లవరకుసాగులోకి వచ్చేలా చూడాలన్నారు. వ్యవసాయశాఖ, రైతుసాధికారసంస్థ ఆధ్వర్యంలో అనుబంధ శాఖలు ఉద్యానశాఖ ద్వారా ఈ విధానాలు అవలంభించాల న్నారు. ప్రీ మాన్‌సూన్ డ్రైసోయింగ్ సాగుపద్ధతి ద్వారా పంట కాలానికి సంబంధం లేకుండా ప్రధాన పంటకు ముందు 20 నుంచి 30 రకాల వివిధ పంటల విత్తనాలను కలిపి వెదజల్లి, నాటి సాగు భూమిని సజీవ వేరు వ్యవస్థతో ఎల్లప్పుడూ కప్పబడి ఉండే ప్రకియ, పీఎండీఎస్ ప్రక్రియ 365 రోజులు భూమి పంటలతో కప్పబడి ఉండాలనే వ్యూహంలో ముఖ్యభూమిక పోషిస్తుందన్నారు. పంటలకు కిరణజన్య సంయోగ క్రియనుండి ఆహారాన్ని తయారు చేస్తాయన్నారు. హాఫ్ మూన్ మోడల్ నమూనా ద్వారా వాలుగా ఉండే పొలాల్లో బీడు భూముల్లో అర్ధచంద్రాకారపు కందకాలను తవ్వినస్తే వర్షపునీరు ఇంకిపోయి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ మాస్టర్ ట్రైనర్ ధనుంజయ, ఫీల్డ్ మాస్టర్ ట్రైనర్లు తులసి నాయక్, రాజా, డి.అరుణ, శిల్పాబాయి, ఏఈవో భరత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి



పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి

డి.హిరేహాళ్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

వాహనదారులు విధిగ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని లేదంటే అనర్థాలు జరుగుతాయని ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి డి. హిరేహాళ్ మండలం దొడగట్ట గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో ప్రజలు, వాహనదారుల కు రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగ హెల్మెట్ ధరించి ప్రయాణం సాగించాలని సూచించారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేదంటే ఆర్థికంగా నష్టపోక తప్పదని ముందు జాగ్రత్తలు పాటిస్తేనే ఈ నేరాల నుండి ఉపశమనం పొందవచ్చని ఆయన వివరించారు. ప్రజలు ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసుకోవద్దని, అనుకోని పరిస్థితుల్లో ఏదైన సంభవించి సైబర్ క్రైమ్ బారినపడ్డ బాధితులు వెంటనే 1930 నెంబర్ కు చరవాణి ద్వారా సమాచార అందించాలని ఎస్. ఐ. తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరించుతున్న విషయాన్ని గమనించిన వ్యక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన చెప్పారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను తెలియజేసి పిఓసిఎస్ఓ చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు

డి.హిరేహాళ్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి చెప్పారు. బుధవారం ఎస్ ఐ అందించిన వివరాల మేరకు డి.హిరేహాళ్ మండలం దొడగట్ట గ్రామానికి చెందిన నాగేష్ పై అదే గ్రామానికి చెందిన సుంకన్న దాడి చేసి చెప్పుతో కొట్టినట్లు ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. దాడికి కారణమైన వ్యక్తి పొలంలో ట్రాక్టర్ తో పొలం దున్నిన బాడుగ డబ్బు ఇవ్వాలని బాధితుడు కోరినందుకు చెప్పుతో కొట్టినాడని బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ ఐ చెప్పారు.

# ప్రజాక్షేత్రంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ

**సూపర్ సిక్స్ పై అవగాహన కల్పించిన టిడిపి నాయకులు మల్లికార్జున**

పెనుకొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఇంటింటికి టిడిపిలో టిడిపి నాయకులు మల్లికార్జున

ప్రజాక్షేత్రంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని శ్రీరాములయ్య కాలనీలో టిడిపి నాయకులు మల్లికార్జున సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ లబ్ధిదారుల వివరాల నమోదు చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలు అందని అర్హుల ను గుర్తిస్తూ, ప్రజల సమస్యల తెలుసుకుంటూ, ప్రజల అభిప్రాయాల ను సేకరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు నేరుగా ప్రజలతో మమేకమవుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, వార్డు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విజ్ఞాన సందర్శనకు వెళ్లి వచ్చిన అనంతపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



వ్ఙ్ఞాన సందర్శనకు వెళ్లి వచ్చిన అనంతపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పాఠశాల విద్యార్థులలో ప్రత్యక్ష అనుభవం కలిగించే నిమిత్తం వివిధ పోటీలలో ఉత్తమ నిష్పాదన సాధించిన విద్యార్థులందరూ కలిసి బన్నేర్గట్ట బయోలాజికల్ పార్క్ విశ్వేశ్వరయ్య టెక్నాలాజికల్ మ్యూజియం (బెంగళూరు)ను సందర్శించడం జరిగినది. ఇందులో ఎలక్ట్రానిక్స్, స్పేస్, బయోటెక్నాలజీ అలాగే అనేక జంతువులను ప్రత్యక్షంగా తిలకించి విజ్ఞానానుభూతిని పొందడం జరిగింది. ఇందులో 101 మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జ్ డిఇఓ శ్రీనివాసరావు, ఎపిఓ శైలజ మేడం అభినందించారు అలాగే ఈ సందర్శనకు ఎన్‌జిసి కోఆర్డినేటర్ ఆనంద్ భాస్కర్ రెడ్డి, ఎఎంఓ వేణుగోపాల్, డిఎస్ఓ వి.నరసింహారెడ్డి, మేడాప్రసాద్ కృపావతీ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

03ATP27_03ATP27.qxd 22-04-2026 PM 10:37 Page 1



## సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.శ్రీనివాసులు మరణం తీరని లోటు

అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో



సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.శ్రీనివాసులు

సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.శ్రీనివాసులు (60) మరణం - కార్మిక ఉద్యమానికి తీరని లోటు అని సిఐటియు నేతలు పేర్కొన్నారు. బుధవారం అనారోగ్య కారణాలతో మరణించడంతో వారు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచే వామపక్ష అభ్యుదయ భావాలను అంగీకరించి, జీవితాంతం ప్రజా ఉద్యమాలకు అంకితమై అనేక పోరాటాలలో చురుకుగా పాల్గొన్నా రు. న్యాయవిద్యను అభ్యసించి, ప్రజల హక్కుల కోసం వినియోగిస్తూ సమాజానికి సేవ చేశారు. గుంతకల్ మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేసి ప్రజా సేవలో నిలిచారు. సిపిఎం నాయకు డిగా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కార్మిక వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్.వి.నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, జిల్లా కోశాధికారి ఎం. నాగమణి కామ్రేడ్ శ్రీనివాసులు గారి మృతిపై తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కామ్రేడ్ డి. శ్రీనివాసులుకి ఘన నివాళులు జోహార్ కామ్రేడ్! అంటూ నినాదాలు చేశారు.

## క్యాంపస్ డ్రైవ్‌లో 50మంది ఉద్యోగాలకు ఎంపిక




క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల, ఎల్ ఎమ్ ఎస్ కార్పొరేట్, సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో కళాశాలకు చెందిన 50 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు ఉద్యోగాలు పొందారని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి సభా ముఖంగా తెలిపారు. క్యాంపస్ డ్రైవ్‌లో కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు ఇంటర్వ్యూ లు నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డా.సి.సోమశేఖర రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్,ప్లేస్మెంట్ ఆఫీసర్ యస్.సాయిరామ్, కంపెనీ ప్రతినిధులు ఇమ్రాన్, ప్రశాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మందుల దుకాణాలపై డ్రగ్ అధికారుల దాడులు

### ముందస్తు సమాచారంతో కొన్ని మెడికల్ స్టోర్లుకు తాళాలు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మందుల షాపులో తనిఖీలు చేపడుతున్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు

మండల కేంద్రంలోని మందుల దుకాణాల్లో బుధవారం డ్రగ్ అధికారులు ఏడిసి వీర కుమార్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్లు కేశవరెడ్డి, మాధవి లు తనిఖీలు చేపట్టారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు పనికి వస్తున్నట్లు ముందస్తు సమాచారంతో కొన్ని మెడికల్ స్టోర్లుకు తాళాలు వేసి పరారయ్యారు. ఓడి చెరువులోని ఓ ఆర్ఎంపి వైద్యశాలను కలెక్టర్ శాంప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. సదరు ఆర్ఎంపీ డాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా వైద్యశాలను నిర్వహిస్తుండడంతో అక్కడికక్కడే సీజ్ చేశారు. అనంతరం సంబంధిత డ్రగ్ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఫోను ద్వారా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు... ఏడిసి వీర కుమార్ రెడ్డి,డ్రగ్ ఇన్స్పెక్టర్లు కేశవరెడ్డి, మాధవి లు మండల కేంద్రంలోని ఉన్న మెడికల్ షాపుల్లో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. అయితే డ్రగ్ అధికారులు వస్తున్నారనే విషయం తెలుసుకున్న కొంతమంది మెడికల్ షాపు యజమానులు దుకాణాలు బంద్ చేసుకొని పరారైనట్లు తెలుస్తోంది. తనిఖీల అనంతరం డ్రగ్ అధికారులను వివరాలు కోరగా... కలెక్టర్ ఆదేశాల మేరకు ఓడి చెరువులోని మెడికల్ షాపుల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశామన్నారు. అయితే కొన్ని మందుల దుకాణాల్లో యాంటీబయాటిక్, స్టెరాయిడ్లు అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే కొనుగోలు, అమ్మకాల బిల్లులు కూడా సక్రమంగా కొన్ని షాపుల్లో లేనట్టు గుర్తించామని నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాల గురించి కలెక్టర్ కు నివేదిక పంపుతామన్నారు. అంతేగాక అధికారులు తనిఖీల కోసం ఇక్కడికి వచ్చినప్పుడు బంద్ చేసిన మెడికల్ షాపులకు తాము తాళాలు వేసి సీజ్ చేశామన్నారు. ఇదే విషయం కలెక్టర్ దృష్టికి ఇక్కడ ఉన్న లోటుపాట్లను, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మెడికల్ షాపుల వ్యవహారాన్ని క్షుణ్ణంగా తెలియజేస్తాం చేస్తామన్నారు. అంతేగాక రోగాల బారిన పడిన వారికి ముఖ్య సూచన కూడా వారు చేశారు. రోగులు ఆస్పత్రులకు వెళ్తే అర్హత కలిగిన డాక్టర్ల చేత వైద్యం చేయించుకోవాలన్నారు. అలాంటి డాక్టర్లు రాసిన మందులను వాడాలని సూచించారు. ఆర్ఎంపీల వద్ద చికిత్సలు చేయించుకోకూడదని వారు పత్రికా ముఖంగా ప్రజలను కోరారు.

## రైతు సేవాకేంద్రం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్

కదిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలంలోని ఆర్ఎస్‌కె సిబ్బందికి ఒక్కరోజు శిక్షణను స్థానిక వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగాసిబ్బందిని ఉద్దేసింది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. పిఎం డిఎస్ పద్ధతి ద్వారా పశువులకు, మేత పాల ఉత్పత్తుల పెరుగుదల నేల ఆరోగ్యం, మొదలగు వాన పాముల పెరుగుదల, బయో మాస్ వృద్ధి వంటి ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై గ్రామీణ స్థాయిలో రైతులకు అవగాహన చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓలు లావణ్య, ప్రశాంతి, ఏపిసిఎంఎఫ్‌సి సిబ్బంది, ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన ఆదినారాయణ

శింగనమల ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో ఆదినారాయణ

రాష్ట్రనాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ యం ఆదినారాయణ బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శింగనమల గ్రామంలోని పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆమెసంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోప్రతి కార్యకర్తకి అండగా ఉంటామని. అందరం కలిసి క్రమశిక్షణతో తెలుగుదేశం పార్టీలోబలో పేతానికి కృషి చేద్దామన్నారు.

## ఎస్సై ఆంజనేయులుపై చర్యలను తక్షణం ఆపాలి

### రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య




సమావేశంలో మాట్లాడుతున్న బలిజ సంఘం నాయకులు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులుపై క్రమశిక్షణ తక్షణమాపాలని రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య డిమాండ్ చేశారు బుధవారం అనంతపురం నగరంలోని శ్రీనివాస నగర్ లో ఉన్న బాలాజీ ప్రార్థన మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు బళ్ళారి వెంకటరాముడు పాముదాయ్ వెంకటేష్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ నిబద్ధతతో విధులు నిర్వహించే అధికారుల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం పోలీసు వ్యవస్థ మానసికస్తర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు వాస్తవ పరిస్థితులను వక్రీకరించి ఎస్సై ఆంజనేయులు క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేశారని అన్నారు వాస్తవ పరిస్థితులను మరొకసారి బేరీజు చేసుకుని క్రమశిక్షణ చర్యలను వెనక్కి తీసుకోవాలన్నారు ఎంతోమంది రైతుల ఆర్థిక మూలాలను దెబ్బతీసేలాగా నిందితుడు ప్రవర్తించిన చర్యలను నిలువరించిన ఎస్సై ఆంజనేయులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని ఆయనపై కక్షపూరితంగా విధులకు ఆటంకం కలిగిస్తున్నారు అన్నారు. నిందితుడుపై దాడికి ప్రజలు ప్రయత్నించగా ఎస్సై ఆంజనేయ సమయస్ఫూర్తితో వ్యవహరించి వారి ఆవేశాలు చేసి నిందితుడిని అరెస్టు చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కోనేటి సాయిప్రసాద్ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మూడు సెక్టార్లలో పోషణ పక్వాడ నిర్వహణ.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్ మండలం లోని 3వ,4వ ,5 వ సెక్టార్లు అయినా కట్టకిందపల్లి, కె కె కాలనీ ఆదర్శనగర్, పొట్టి శ్రీరాములు కాలనీలో పరిధిలోని అంగన్వాడి కేంద్రాలో సీడీపీఓ ఉమా శంకరమ్మ అధ్యక్షతన సూపర్వైజర్లు భారతి, నాగరత్న, జ్యోతి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమాశంకరమ్మ మాట్లాడుతూ, చిన్నపిల్లలు టీవీ, మొబైల్‌లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు ఎక్కువసమయం కేటాయించాలని సూచించారు. జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల పిల్లల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రస్తుత హీట్‌వేవ్ పరిస్థితుల్లో గర్భిణీలు, బాలింతలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.గర్భిణీలలో రక్తహీనత వల్ల కలిగే నష్టాల గురించి వివరించి, సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు.అలాగే తల్లిశిశు ఆరోగ్యానికి సమతుల ఆహారం ఎంతో అవసరమని తెలియజేస్తూ, కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ,తల్లులు పాల్గొన్నారు

## క్లిక్కర్ పరికరాలు పంపిణీ



క్లిక్కర్ పరికరాలను పంపిణీ చేస్తున్న డిఇఓ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనను మెరుగుపరచడానికి క్లిక్కర్ ఆధారిత లెర్నింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారని, ఇవి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ను నిజ సమయంలో అంచనా వేయడానికి సహాయపడుతుందని ఇన్చార్జి డీఈఓ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం టీచర్లకు క్లిక్కర్ పరికరాలను పంపిణీ చేశారు.

## 200 మిలియన్ టన్నుల వార్షిక సామర్థం ను అధిగమించిన అల్ట్రాటెక్

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

భారతదేశంలో తన స్థాపిత సిమెంట్ తయారీ సామర్థం సంవత్సరానికి 200 మిలియన్ టన్నుల మైలురాయిని అధిగమించిందని ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రధాన సిమెంట్ సంస్థ అయిన అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ప్రకటించింది. ఈ క్రమంలో, సంస్థ నేడు మొత్తం 8.7 ఎంటిపిఏ సామర్థం కలిగిన మూడు కొత్త సిమెంట్ గ్రైండింగ్ యూనిట్లను ప్రారంభించింది. దీనితో చైనా మినహా, విక్రయాల పరిమాణం, సామర్థం పరంగా అల్ట్రాటెక్ ప్రపం చంలోనే అతిపెద్ద సిమెంట్ సంస్థగా అవతరించింది. వేగంగా పట్టణీకరణ చెందుతున్న ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతానికి సేవలు అందిస్తూ, ప్రాంతీయ సరఫరాను బలో పేతం చేయడానికి వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడ్డాయి. అల్ట్రాటెక్ విస్తరణలో తదుపరి దశ ఇప్పటికే ప్రారంభమైంది. రూ.16,000 కోట్లకు పైగా మూలధన వ్యయంతో (కాపెక్స్) ప్రస్తుతం కొనసాగుతున్న ఈ ప్రాజెక్టులు, కంపెనీ సమగ్ర సిమెంట్ తయారీ సామర్థ్యాన్ని 240 ప్లస్ ఎంటిపిఏకి చేర్చుతాయి.

## ఘనంగా ప్రపంచ ధరణీ దినోత్సవం




ధరణీ కార్యక్రమంలోని ఓ దృశ్యం

నంబులపూలకుంట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రపంచ ధరణీ దినోత్సవం పుట్టపర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. ప్రజలందరూ ముఖ్యంగా భూమి, నీటిని సంరక్షించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. అధిక ఎరువులు, అధిక పురుగుమందులు వాడడం వల్ల నేల, నీరు, వాయు కాలుష్యము ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని వాటిని అవసరమైనంతవరకు అవసరమైన మోతాదులో వాడవల్సిందిగా రైతులందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో మండలం, గొకన పల్లె గ్రామానికి చెందిన ఆదర్శ రైతు నాగ నరసింహులు నాయుడు, 1694 అనే వేరుశనగ రకాన్ని ఆరు ఎకరాల్లో పండించి ఎకరాకు 50 బస్తాలు చొప్పున మొత్తం 300 బస్తాలు అధిక దిగుబడి సాధించి జిల్లా కలెక్టర్ వారిచే ఉత్తమ రైతు పురస్కారాన్ని ఈ కార్యక్రమంలో పుచ్చుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ రైతుని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కృష్ణయ్య, కదిరి డివిజన్ సహాయ సంచాలకులు శ్రీ జె సనావుల్లా, మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి రెడ్డి, సంస్థ సభ్యులైనటువంటి మనిసుధా, పరమేశ్వర్ రెడ్డి రాఘవేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్ తుది ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

అనంతపురం జోన్‌కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు ఐఎన్‌టిఎస్‌ఓ ఫైనల్ లెవెల్ ఒలంపియాడ్ పోటీలలో 13 గ్రాండ్ ప్రైజులతో రాష్ట్రస్థాయిలోనే అగ్రస్థానం ఆక్రమించారని అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు లాప్ టాప్‌లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, బహుమతులు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్స్, అకడమిక్ కోఆర్డినేటర్లు, అకడమిక్ డీన్లు, ఇన్చార్జిలు, ప్రైమరీ ఇన్చార్జులు, ఒలంపియాడ్ పరీక్షల ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దవడుగూరు ఎస్సైని సిబ్బందినీ సస్పెండ్ చేయాలి

### - వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

చట్టాన్ని ఉల్లంఘించిన ఎస్సై ఎస్ఐకి సహకరించిన స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన ఒక దళితుడిపై ఎస్సై, సిబ్బంది కలిసి విచక్షణ రహితంగ దారుణంగ పబ్లిక్‌లో కాళ్ల పైన తొక్కుతు అరికాళ్ళ పైన కర్రలతో దాడి చేయడం హేయమైన చర్య అని ఇది కచ్చితంగా మానవ హక్కుల ఉల్లంగనే అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని దళితుడిపై దాడి చేసిన ఎస్ఐని ఆయన సిబ్బందినీ విధులు నుంచి పూర్తిగ డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. గడ్డివాములు తగలబెట్టిన వ్యక్తి తప్పు చేసినాడు అని తేలితే పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచాలని అలా కాకుండ ఆయనకు అనుకూలంగ ఉన్న కొంతమంది గ్రామస్తులతో ఎస్ఐ తన సిబ్బంది దళితుడనే ఒకే ఒక్క బలమైన కారణంతో కాళ్లతో తన్నుతూ కర్రలతో కొట్టుతూ విచక్షణ రహితంగా వారి ముందు దాడి చేయడం ఇది సరైనది కాదని ఇది ముమ్మాటికి దళితులను అణచివేసే కుట్రలో భాగమేనని ఇది మానవ హక్కుల ఉల్లంగా కిందకే వస్తుందని కావున తక్షణమే ఎస్సై తన సిబ్బందిని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే ధ్యేయం




మాదక ద్రవ్యాల కనిర్మూలనకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిర్మూలన ధ్యేయంగా వైబ్రేంట్స్ ఆఫ్ కలం ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైబ్రేంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ అనంతపురం అర్బన్ ఇన్చార్జి వెంకటేష్ తెలిపారు స్థానిక ఎస్సార్ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైబ్రేంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ మాదకద్రవేల నిర్మూలనకై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో, ఉమ్మడి అనంతపురం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో 100 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైబ్రేంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ అనంతపురం జిల్లా ఇన్చార్జి ముత్యాలప్ప, కళాశాల ప్రిన్సిపల్ జగదీష్ అధ్యాపకులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓగా నాగేంద్ర

అగళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



పదవీ బాధ్యతలు చేపడుతున్న ఎంఈఓ

అగళి మండల విద్యాధికారి-1గా నాగేంద్ర ఎమ్మార్సి భవనంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎంఈఓ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ధర్మవరంలో పనిచేస్తున్న ఎంఈఓ నాగేంద్ర ఎంఈఓ-1గా బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

## ఎస్‌జిఎఫ్ సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లోనే పొందవచ్చు

### - ఆర్ఐపిఈ రామకృష్ణ



సర్టిఫికెట్లను అందిస్తున్న ఆర్ఐ పిఈ రామకృష్ణ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే తొలిసారిగా ఎస్‌జిఎఫ్ సర్టిఫికెట్లను ఆన్‌లౌన్‌లోనే అందించడం గర్వకారణమని రీజనల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఆర్ఐ పిఈ) రామకృష్ణ పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అందించేసర్టిఫికెట్లను రాష్ట్ర ఎస్‌జిఎఫ్ కార్యదర్శి భానుమూర్తి ఆదేశాల మేరకు బికెఎస్ పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ సర్టిఫికెట్లను బుధవారం అందించారు. కార్యక్రమానికి ఆర్ఐ పిఈ రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతలో మేనివల్‌సర్టిఫికెట్లు అందించడం వల్ల క్రీడాకారులు సర్టిఫికెట్లను పోగొట్టుకుంటేతిరిగి పొందేఅవకాశం ఉండేది కాదన్నారు. అలాంటి సమస్యలను పరిష్కరించడమే కాకుండా క్రీడాకారులు సౌలభ్యం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇచ్చేలా ఎస్‌జిఎఫ్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో పొందు పర్చడం జరుగుతోందన్నారు. తద్వారా ఫేక్ సర్టిఫికెట్లను ఆస్కారం ఉండకపోవడమేకాకుండా ఆన్‌లన్‌లో సర్టిఫికెట్లను పరిశీలించడం, పొందే అవకాశం ఏర్పడుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఎస్‌జిఎఫ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థి సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లోనే అందించడం జరుగుతుందని, తద్వారా క్రీడాకారులకు కూడా మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కదిరితాలూకా మహిళావిభాగం అధ్యక్షులుగా ఆదెమ్మ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల మహిళావిభాగం ఎన్నిక

కదిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం కదిరి తాలూకా విభాగం మహిళా విభాగం అధ్యక్షులుగా(నీటిపారుదల), అసోషియేట్ ప్రెసిడెంట్‌గా లక్ష్మిప్రియ వ్యవసయాశాఖలను ఎన్నుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం సత్యసాయిజిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డిబుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని స్థానిక రోడ్లు, భవనాలఅతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కదిరి తాలూకా మహిళావిభాగ సమావేశంనిర్వహించామని సమావేశంలో తాలూకా మహిళా విభాగంకమిటీని ఎన్నుకున్నామన్నారు. కార్యదర్శిగా గీతమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా స్రవంతి, జయమ్మ, కార్యవర్గసభ్యులుగాఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆదెమ్మ మాట్లాడుతూ.. మహిళా విభాగంలో అన్ని శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు ఉన్నందున ఆ శాఖలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా యూనిట్ అధ్యక్షులు రాయసం హరి ప్రసాద్, తాలూకా కార్యదర్శి సుధాకర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా డాక్టర్ నాగేంద్ర, మనోహర్

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



డాక్టర్ నాగేంద్ర , మనోహర్

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీయ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా గుత్తికి చెందిన డాక్టర్ నాగేంద్ర, కుంటమల్ల మనోహర్‌లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నెల 26న జరగనున్న రాష్ట్రస్థాయి పద్మశాలీయ సభను జయప్రదం చేయాలంటూ వారు పిలుపునిచ్చారు.. నూతనంగా ఎంపికైన వారిని పలువురు సంఘీయులు అభినందించారు.

## అమ్మ ఆశ్రమ నిర్మాణానికి...గౌనివారిపల్లి వాసులు రూ.25 వేల సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

గోరంట్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన మారెమ్మదేవి ఆలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవరాజుస్వామి ఆధ్వర్యంలో ప్రతినెలా ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు ప్రతి మంగళవారం, శుక్రవారం దేవాలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈసేవలతో ఆయన ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో అనాథ పిల్లలు, వృద్ధులకు ఆశ్రయం కల్పించాలనేఉద్దేశ్యంతో గుమ్మయ్య గారిపల్లికి సమీపంలో "అమ్మ అనాథ ఆశ్రమం" నిర్మాణం చేపట్టారు. ఆశ్రమం అభివృద్ధి కోసం గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన గంగులమ్మ, వెంకటరామప్ప, ఉషా , రఘు దంపతులు 25 వేల రూపాయల విరాళాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవరాజుస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, రామ్మోహన్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME AND SURNAME

I, SAYEDA NOORJAHA (old name) C/O SAYED RAHAMTHULLA RESIDING AT 1/21, 0C COLONY, KOTHAPETA VILLAGE and Post. GOOTY MANDAL, ANANTAPUR District PIN:515401, A P, INDIA do hereby declare that I have changed my name and shall hereafter be known as **SAYED NOORJAHAN** (new name) for all purposes.

CHANGE OF SPOUSE NAME

I, SAYED RAMAMTHULLA (old name) RESIDING AT 1/21, 0C COLONY, KOTHAPETA VILLAGE & Post .GOOTY MANDAL, ANANTAPUR DISTRICT PIN: 515401, A P, INDIA do hereby declare that I have changed my name and shall hereafter be known as **SAYED RAHAMTHULLA** (new name) for all purposes.

# ప్రతి కుటుంబంలో పెళ్లి అనేది ఎంతో పవిత్రమైన బంధం

**- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి దంపతులు**



పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడి దంపతులు స్వాగతం పలపుకుతున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

ప్రతికుటుంబంలో పెళ్లిఅనేది ఎంతోపవిత్రమైనబంధం అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,ఆమెభర్త పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ పల్లెవెంకటకృష్ణ కిషోర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, ఆమె భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులతో కలిసి కొత్త చెరువు మండలం చిన్న బోయనపల్లికి చెందిన చిన్న బాలప్ప కుమార్తె హరిత వెడ్స్ సందీప్ నిశ్చితార్థ కార్యక్రమం బుధవారం బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి వద్ద ఉన్న ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నిశ్చితార్థ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిప్ శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వాణి, శ్రీనివాస్, టిడిపి జిల్లా రైతు సంఘం నాయకుడు సాలక్క గారి శ్రీనివాసులు, రామకృష్ణ, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేకంగా చొరవ చూపాలి

**- అధికారులకు సూచించిన ధర్మవరం టీడీపీ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్**

**- రామగిరిలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం..ప్రజల నుంచి అర్జీల స్వీకరణ**

**- రైతులతో నేరుగా సమస్యలు అడిగి తెలుసుకున్న జేసీ మోర్య భరద్వాజ్**

**రామగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని.. వాటి పరిష్కారంలో ప్రత్యేకంగా చొరవ చూపాలని రెవెన్యూ అధికారులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మోర భరద్వాజ్‌తో పాటు రెవెన్యూ అధికా రులు పాల్గొన్నారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగా నపల్లి మండలాలకు సంబంధించి నిర్వహించి న ఈ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. పరిటాల శ్రీరామ్‌తోపాటు జాయింట్ కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపిం చాలని శ్రీరామ్ జాయింట్ కలెక్టర్‌ని కోరగా.. ఆయన ఆ దిశగా ఆదేశాలు జారీ చేశారు. భూ సమస్యలు లేకుండా చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని శ్రీరామ్ అన్నారు.



సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకుంటున్న జెసి, పరిటాల శ్రీరామ్‌లు

# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో గణనీయమైన పురోగతి

**- 2025-26 ఆర్థిక సంవత్సరంలో 11,368 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల - ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్**

**అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ శేషాద్రి శేఖర్

జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కట్టుబడి ఉందని, 2025 26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో గణనీయమైన పురోగతి సాధించిందని ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్ తెలిపారు. రైతులకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు భాగంగా, వివిధ నియోజకవర్గాల్లో కొత్త వ్యవసాయ కనెక్షన్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 11,368 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల చేయడం జరిగిందని తెలిపారు. గుంతకల్ నియోజకవర్గం 653 ,కళ్యాణదుర్గంనియోజకవర్గం 2269, రాప్తాడు నియోజకవర్గం 1279 , రాయదుర్గం నియోజకవర్గం 2740,సింగనమల నియోజకవర్గం 1620, తాడిపత్రి నియోజకవర్గం 748, ఉరవకొండ నియోజకవర్గం 2059, అలాగే202425 ఆర్థిక సంవత్సరంలో 1,094 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల చేసాం,202425 ఆర్థిక సంవత్సరంలో 1,094 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ ను సమృద్ధిగా మరియు నిరంతరంగా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు ఏపీఎస్పీడిసిఎల్ సిఎండి లోతేటి శివశంకర్ మార్గదర్శకత్వంలో, రైతులకు అత్యున్నత ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. చెల్లింపులు చేసిన అన్ని వ్యవసాయ కనెక్షన్లను 6 నెలలలోగా విడుదల చేయడం లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించబడిందన్నారు. అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లు, కేబుల్స్, పోల్స్ వంటి మెటీరియల్స్ ను తక్షణం సమీకరించేందుకు చర్యలు వేగవంతం చేయబడ్డాయని తెలిపారు. సీనియారిటీ ఆధారంగా కనెక్షన్ల విడుదలలో పారదర్శకతను పాటిస్తూ, అన్ని మండల కార్యాలయాల్లో జాబితాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. రైతులు తమ సీనియారిటీ సులభంగా తెలుసుకొని, ఎలాంటి సందేహాలు లేకుండా వ్యవసాయ కనెక్షన్లను పొందే విధంగా వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందని ఎస్ఈ తెలిపారు.

# 'పట్టు'కు..'పన్ను'కు మధ్య..ప్రచ్ఛన్న యుద్ధం..!

**మొదటిపేజీ తరువాయి....** ఉంటుందని ఈ మొత్తాన్ని తిరస్కరించినట్లు చర్చ నడుస్తోంది.

ః యాడికి నుంచి ధర్మవరం వెళ్లే పట్టుచీరల వాహనాలు ప్రతి సోమవారం వెళుతుంటాయి కాబట్టి తాడిపత్రి, ధర్మవరం ప్రాంతాల అధికారులు సంయుక్తంగా ఇక్కడి పట్టుచీరల వ్యాపారులపై కన్నేసి చిన్న చిన్న పొరబాట్లకు కూడా పెద్ద పెద్ద జరిమానాలతో పాటు మామూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ః నిరుద్యోగం వెంటాడుతుండటం, తమ కుటుంబాలు మొత్తం చేనేత వృత్తిలోనే జీవనం సాగిస్తుండటంతో చాలా మంది యువత ఈ పట్టుచీరల వ్యాపారాల్లోకి అడుగు పెడుతున్నారు. జీఎస్టీ కడుతున్నప్పటికీ 100% నిక్కచ్చిగా వ్యాపారం చేయాలంటూ వేదించడం, మామూళ్లకు మొగ్గు చూపడం లేదని తనిఖీల పేరుతో సతాయించడంతో పలువురు యువత ఈ వ్యాపారానికి స్వస్తి చెబుతున్నారు.

ః పెద్ద మొత్తంలో జరిమానాలు విధించకుండా అధికారులను వేడుకోవడానికి, అవి చెల్లించడానికి అధికారుల చుట్టూ, కార్యాలయం చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరగడానికే సమయం సరిపోతోందని, వ్యాపారంపై దృష్టి పెట్టలేకపోతున్నామని పలువురు యువ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ః ఇక్కడ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది మాటలకే పరిమితమైందని, అవినీతి, అధిక పన్నులు, మామూళ్లు వంటి సమస్యలతో ఈ వ్యాపారంలోకి అడుగు పెట్టాలంటే ఆలోచించాల్సి వస్తోందని పలువురు యువకులు వాపోతున్నారు. పట్టుకు, పన్నుకు మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధాని(కోల్డ్‌వార్)కి ముగింపు పలకడానికి జిల్లా ఉన్నతాధికారులైనా ఇక్కడి సమస్యపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టు చీరల వ్యాపారస్తులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో తిమ్మమ్మమర్రిమాను పర్యాటక అభివృద్ధికి కీలక అడుగులు

**- అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన**

**నంబులపూలకుంట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

నంబులపులకుంట మండలంలోని తిమ్మమ్మరిమను ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు కీలక చర్యలు చేపట్టబడుతున్నాయి. ఎమ్మెల్యే కదిరి నియోజకవర్గం కందుకుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ సహకారంతో ఈ ప్రక్రియకు మరింత వేగం చేకూరింది. ఈ నేపథ్యంలో ఫారెస్ట్ శాఖ, రెవెన్యూశాఖ, కెజిఎంజిసంయుక్త ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి, దేవేంద్ర నాయక్ (తహశీల్దారు), కన్సల్టెన్సీ, డిల్లీ సభ్యులు ప్రశాంత్ చతుర్వేది పాల్గొన్నారు. అలాగే, తిమ్మమ్మమ్మ టెంపుల్ ట్రస్ట్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుందని అధికారులు పేర్కొన్నారు.



అధికారులు పర్యటిస్తున్న దృశ్యం

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా పలువురికి మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 35 మందికి కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన 18,94,242 రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందచేశారు. సిఎంఆర్‌ఎఫ్ నిధి ద్వారా చెక్కులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన 526 మందికిగాను ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా మంజూరైన 3,94,43,766 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పంపిణీ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

నియోజకవర్గ పరిధిలోని పెదలకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.16,12,908 సి.యం ఆర్.ఎఫ్. చెక్కులు ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలను ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఆదుకుంటుందన్నారు.

# పరిశ్రమల అనుమతి ప్రక్రియల సరళీకరణ -జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన, నిర్వహణకు ఇచ్చే సి టి ఈ (స్థాపన అనుమతి), సి టి ఓ (నిర్వహణ అనుమతి) ప్రక్రియలను రాష్ట్ర ప్రభుత్వం సరళీకరించిందనీ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలియజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి ఇ ఇ శశికళ వివరాలను వెల్లడించారు. పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా దరఖాస్తుల స్థితిని పారదర్శకంగా తెలుసుకోవచ్చన్నారు. పరిశ్రమల తీవ్రతను బట్టి రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ కేటగిరీలుగా విభజించి వేగంగా అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న పరిశ్రమలకు స్వయంచాలక పునరుద్ధరణ సౌకర్యం కల్పించామని,నిర్ణీత గడువులోనే అనుమతుల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. అనుమతుల ప్రక్రియ మరింత వేగవంతం అయ్యేందుకు దరఖాస్తు సమయంలోనే నిర్ణీత ఫీజులను వెంటనే చెల్లించాలనీ, అవసరమైన అన్ని ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో జత చేయాలనీ, నిబంధనల అనుసరణ నివేదికలను సకాలంలో సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసిన తర్వాత పదే పదే మార్పులు చేయకుండా చూసుకోవాలనీ కోరారు.

# ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రి అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్‌లో వెలసిన వేదమాత గాయత్రి ఆలయంలో బుధవారం ఆది శంకరాచార్యులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హర్షశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీమణి జె.సి ఉమారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని ఆలయ అర్చకులు హర్షశర్మ సన్మానించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆది శంకరాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మనం పొదుపు చేసే నీరే మనల్ని కాపాడుతుంది



**మొదటిపేజీ తరువాయి....** ప్రయోగాన్ని ఆయన అభినందించారు. యాక్సియన్ ఫ్రాటర్నా డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి మాట్లాడుతూ రిడ్జ్ టు వ్యాలీ విధానం ద్వారా నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది స్వచ్ఛంద సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేసి నీటి సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించాయి. సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఎంఏ పిడి విజయ్ ప్రసాద్, ఉద్యానవన అధికారి చంద్రశేఖర్, డిఎఒ కృష్ణయ్య, నీటిపారుదల అధికారి గురుమూర్తి, మార్కెటింగ్ ఎడి హాఫిజుల్లా, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్, ఫిషరిష్ ఎడి చంద్ర శేఖర్ రెడ్డి, సి. భానుజ, బక్తర్ వలి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరిపాలనలో పారదర్శకతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- మహిళా సంఘ సభ్యులకు 5జి ఫోన్లపంపిణీలో ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

గ్రామీణస్థాయిలో మహిళా సాధికారతను ప్రోత్సహించి పరిపాలనలో పారదర్శకత డిజిటల్ సాంకేతికతను భాగం చేయడమే కూటమిప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం డిఆర్‌డిఏ వెలుగు ఆధ్వర్యంలో పట్టణంలోని కోనేరుసమీపంలోగల ఆకాష్‌ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగాఉన్న మహిళాసంఘ సహాయకులకు రాష్ట్రప్రభుత ంపంపిణీ చేసిన 5జిస్మార్ట్ ఫోన్లపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 5జి స్మార్ట్ ఫోన్లను మహిళా సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 5జి ఫోన్ల ద్వారా నూతనసాంకేతికతను సద్వినియోగం చేసుకునిపేదరిక నిర్మూలన సంస్థ అందిస్తున్న సేవలను మరింత వేగవం తంగా, పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ వెలుగు పిడి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మహిళాసంఘ సభ్యులకు 5జి ఫోన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# మహిళ భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలి

**రోడ్డుప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి**

**కియా పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**పెనుకొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం పెనుకొండ సబ్‌డివిజన్ పరిధిలోని కియా పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్, లాకప్ గది, కంప్యూటర్ గదులు పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణపై రికార్డుల నిర్వహణ, లాంగ్ పెండింగ్ కేసులపై లోతుగా సమీక్ష నిర్వహించారు. మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల్లో భాగంగా పోలీసులు నిర్వహించే అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హైవేపై ప్రమాదాలు జరగకుండా నివారణకు చర్యలు తీసుకోవాలని, కియా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని డి.ఎస్.పి ,ఎస్ఐలకు ఎస్పీ సూచించారు, అక్రమ మద్యం, ఇసుక రవాణా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, మట్కా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, పోక్సో కేసులు, నూతన చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, హైవే పెట్రోలింగ్ చేపట్టాలని , చోరీలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవినీతికి తావులేకుండా నిబద్ధతతో ప్రజలకు సేవచేయాలని తెలిపారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ వార్షిక తనిఖీలో డిఎస్పీ నరసింగప్ప, సీసీ చిరంజీవి, ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కియా పోలీస్ స్టేషన్ తనిఖీ చేస్తున్న ఎస్పి సతీష్ కుమార్

# కూటమి ప్రభుత్వం బీసీలకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి -వైఎస్ జగన్

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త.**

బీసీ వర్గాలకు కూటమి ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను ప్రజల ల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో పని చేయాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు..ఈనెల 26వ తేదీన అనంతపురం లలిత కళా పరిషత్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ గళం" పోస్టర్‌ను పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిచారు. బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్ తో కలిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీరితో మాట్లాడుతూ, బీసీ వర్గాలకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేసిన అన్యాయాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకి వెళ్లి వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా, కూటమి హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాలను కూడా వివరంగా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. మన ప్రభుత్వంలో జరిగిన మంచిని కూడా తెలుపుతూ ఈ "బీసీ గళం" కార్యక్రమం ద్వారా బీసీ వర్గాల సమస్యలను బలంగా వినిపిస్తూ, వారి హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించాలని నేతలకు సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసీపీ అధినేత వై. ఎస్.జగన్ మోహన్ రెడ్డి

# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

**- దికారలు సమీక్షలో ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను, సమస్యలను సవినయంగా విని వాటిపరిష్కారానికి చిత్తశుద్ధితో పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ భవనంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారుతతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాతడూ..ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద వాడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు, మండల కేంద్రాల్లో సమస్యలపై వచ్చే ప్రజలకు పదేపదే తిరగనివ్వకుండా వారి సమస్యలను విని అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించేవిధంగా కృషిచేయాలన్నారు. ఏ అధికారికూడా అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా పారదర్శకంగా ప్రభుత్వపాలన అందించేవిధంగా చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్డిఓ వివిఎస్‌శర్మ, డిఎస్‌పి శివనారాయణస్వామి, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, సిఐలు నారాయణరెడ్డి, నిరంజన్‌రెడి, నాగేంద్ర, తహశీల్దారురెడ్డి శేఖర్, ఎంపిడిఓ పోలప్ప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు